అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 183. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.05.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## 'గ్రూప్-1' గోడు పట్టించుకోరా! బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 4:అమృత్ తెలంగాణ: టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలో తమకు అన్యాయం జరిగిందని అశోక్‌నగర్‌లో ఆందోళన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగుల గోడు పట్టించుకోవాలని, వారికి తగు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవనలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని, ఈ పరీక్ష నిర్వహణలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సూచించారు. 46 పరీక్ష కేంద్రాల్లో కేవలం 2 సెంటర్లలోనే 74 మంది టాపర్లు ఉన్నారని, కొన్ని సెంటర్లలో ఒక్క టాపర్ కూడా ఎందుకు లేరని ప్రశ్నించారు. పక్క పక్క నంబర్లలో 13 మందికి ఒకే రకమైన ఫలితాలు ఎలా వస్తాయి? ఇదెలా సాధ్యమైంది? అని అనుమానాలను వ్యక్తంచేశారు.

## మాట తప్పిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 4అమృత్ తెలంగాణ ఎన్నికలకు ముందు క్యాబ్ డ్రైవర్లకు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెన్నుపోటు పొడిచిందని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ బేస్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ విమర్శించాయి. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి, రవాణాశాఖ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితంలేదని ఆయా సంఘాల నేతలు మండిపడ్డారు. ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వమే ఒక యాప్ తీసుకొస్తుందని మాటిచ్చిన రేవంత్‌రెడ్డి హామీని విస్మరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాట తప్పడంలో సీఎం రేవంత్‌రెడ్డిని మించిన వారు లేరని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి డ్రైవర్ల ఉపాధి దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 7న క్యాబ్‌లను ఆర్టీఏ కార్యాలయంలో వదిలేసి వెళ్తామని హెచ్చరించారు.

# బ్లీచింగ్ పౌడర్‌కు పైసల్లేవ్.. మంచినీటి ట్యాంకులు కడగలేని దుస్థితి

హైదరాబాద్, ఏప్రిల్ 4 :అమృత్ తెలంగాణ: మిషన్ భగీరథ పథకం లక్ష్యం నీరుగారుతున్నది. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనే సంకల్పం సడలుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఓవర్ హెడ్ ట్యాంకులను నిబంధన ప్రకారం శుభ్రం చేయడం లేదు. నీటి క్లోరినేషన్‌ను కూడా పట్టించుకోవడం లేదు. ప్రజలు ఎవరైనా వచ్చి అడిగేతప్ప, పంచాయతీ సిబ్బంది నీళ్ల ట్యాంకులను శుభ్రం చేసే పరిస్థితిలేదు. సర్పంచుల పదవికాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారింది.

నిలిచిన నిధుల విడుదల

రేవంత్‌రెడ్డి సర్కారు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాలకు అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కార్యదర్శులకు వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నది. పంచాయతీ నిర్వహణకు ఎలాంటి నిధులు విడుదల చేయడం లేదు. ఫలితంగా గ్రామాల పాలన కార్యదర్శులు ప్రహసనంగా మారింది. అప్పులు చేసి మరీ పారిశుధ్య నిర్వహణ వంటి అత్యవసర పనులను నిర్వహిస్తున్నారు. కానీ, మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకు పరిస్థితి పట్టించుకొనే వారు లేకుండాపోయారు. భగీరథ పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టకపోతున్నారు. ట్యాంకులను శుభ్రం చేయకుండానే నీటిని సరఫరా చేస్తున్నారు. కొందరు నెలకు ఒకసారి, రెండు నెలలకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత 15 నెలల్లో మూడు, నాలుగుసార్లు మాత్రమే శుభ్రం చేసినట్టు కార్యదర్శులే చెప్తున్నారు.

నిబంధన ఎక్కడా పాటించడం లేదు

గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతినెలా 1, 11, 21 తేదీల్లో, అంటే పది రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని నిబంధనలు ఉన్నాయి. శుభ్రం చేసిన తేదీలను ట్యాంకుల వద్ద, వాటర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి. పంచాయతీ



కార్యదర్శుల పర్యవేక్షణలో వాటర్‌మెన్ ట్యాంకులను నెలకు మూడుసార్లు శుభ్రంచేయాలి. బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. కానీ, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూడా ఈ నిబంధన అమలుకావడంలేదు. నిధులు లేకపోవడమే ఇందుకు కారణమని కార్యదర్శులు చెప్తున్నారు.

వనరులు వాడుకొనే పరిస్థితి లేదు

నిధులు లేక, పనులు జరగక స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. అభివృద్ధి పనులు జరగడం లేదు. కనీస మౌలిక వసతులు కల్పించడానికి కూడా కార్యదర్శులం కష్టపడాల్సి వస్తున్నది. క్లోరినేషన్, శానిటేషన్‌తోపాటు పారిశుధ్య కార్మికులు పనిముట్లు కూడా కొందరు అందించలేకపోతున్నారు. బ్లీచింగ్ పౌడర్ కూడా కొనే పరిస్థితి లేదు. వీధిలైట్లు, నీటి సరఫరా మోటారు రిపేరు చేయలేని, లీకేజీలు అరికట్టలేని పరిస్థితులు వచ్చాయి. గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను రూపంలో వసూలైన డబ్బులు వాడుకొనే పరిస్థితి కల్పిస్తే కార్యదర్శులకు కొంత వెసులుబాటు ఉంటుంది.

# ప్రకృతి ప్రసాదించిన వరం దేశీయ విత్తనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 4:అమృత్ తెలంగాణ: ప్రకృతి ప్రసాదించిన వరం దేశీయ విత్తనాలని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అనాస్‌పల్లి ది ఎర్త్ సెంటర్ ప్రాంగణంలో శుక్రవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్‌మంజ్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ తొలి విత్తన వార్షికోత్సవ పండుగ ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మూడ్రోజులపాటు జరుగనున్నది. మొదటి రోజు ముఖ్య అతిథులుగా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ డాక్టర్ దండ రాజిరెడ్డి, ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజిరెడ్డి



మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే సంప్రదాయ, దేశీయ పంటలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన దేశీయ విత్తనాలు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. బహుళజాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తనాలను రైతులపై రుద్దుతున్నాయని తెలిపారు.

# సన్నాల ధర ఢమాల్

మిర్యాలగూడ, ఏప్రిల్ 4 :అమృత్ తెలంగాణ: అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్దకు వెళ్తే మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లాలో అక్కడక్కడా వాన చినుకులు పడటం, వాతావరణం మబ్బులు పట్టడంతో ఇదే అదునుగా మిల్లర్లు ధాన్యం ధరలను అమాంతం తగ్గించేశారు. పలురకాల సాకులు చూపిస్తూ సన్నవడ్లకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320 ఉండగా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వాటికి ప్రభుత్వం అదనంగా 500 బోనస్ ప్రకటించింది. ఈ లెక్కన క్వింటాకు రూ.2,820 వరకు ధర దక్కాలి. కానీ, రైస్ మిల్లర్లు మాత్రం ధాన్యం ధరలను అమాంతం తగ్గించి రైతులను దోచుకుంటున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టుతోపాటు బోరుబావుల కింద సాగు చేసిన రైతులు ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లుల్లో ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్లు వస్తున్నాయి. ధాన్యం ట్రాక్టర్లు రాక ఎక్కువగా ఉంటే రైస్‌మిల్లర్లు వాట్సాప్ ద్వారానే సంకేతాలు ఇచ్చుకొని ఆరోజు ఏ ధరకు కొనుగోలు చేయాలనేది నిర్ధారించుకొని సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారు. హెచ్ఎంటీ రకం ధాన్యాన్ని రూ.2,100 నుంచి రూ.2,200 వరకే కొనుగోలు చేస్తున్నారు. ధర పెంచాలని రైతులు అడిగితే పచ్చగింజ ఉంది.. మాకు అవసరం లేదు.. ఇష్టం ఉన్న చోట అమ్ముకోండి



అంటూ దబాయిస్తున్నారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో మిలర్లు అడిగిన ధరకే ధాన్యాన్ని అప్పజెప్పి వెళ్తున్నారు. మిల్లర్లు సిండికేట్‌గా మారడంతో తాము ధాన్యాన్ని ఎన్ని మిల్లుల వద్దకు తీసుకెళ్లినా సరైన ధరకు అమ్ముకునే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. మిలర్లు సిండికేటయి ధర తక్కువ నిర్ణయిస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు సబ్‌కలెక్టర్‌కు ఫోన్ చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

వారంలోనే పడిపోయిన ధర

వారం క్రితం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లుల్లో కావేరి చింట్లు, హెచ్ఎంటీ రకాల ధాన్యానికి రూ.2,400 నుంచి రూ.2,500 వరకు ధర పెట్టి కొనుగోలు చేశారు. ఎప్పుడైతే వరి కోతలు ఊపందుకుని ధాన్యం అత్యధికంగా రావడం మొదలైందో అప్పటి నుంచే మిలర్లు ధరలను తగ్గించారు. క్వింటాకు రూ.2,100 నుంచి రూ.2,200కి ధర మాత్రమే చెప్తున్నారు.

ఆంధ్రా ధాన్యం జోరుగా కొనుగోలు

నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి ధాన్యం పెద్దఎత్తున వస్తున్నా రైస్ మిల్లర్లు మాత్రం ఆంధ్రా ధాన్యాన్ని అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి సన్నధాన్యం లారీల ద్వారా నల్లగొండ జిల్లాలోని రైస్‌మిల్లులకు వస్తున్నది. ఆంధ్రా నుంచి వస్తున్న ధాన్యం తక్కువ ధరకే ఇస్తుండడంతో మిల్లర్లు వాటిని కొనుగోలు చేస్తూ.. సాగర్ ఆయకట్టు ప్రాంతాల రైతుల ధాన్యాన్ని కూడా అదే ధరకు అడుగుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు.

గతంలో బీఆర్ఎస్ హయాంలో ఏటా ధాన్యం కోతలు ప్రారంభం కాగానే మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న రైస్‌మిల్లర్లతో ఆర్డీవో సమావేశం నిర్వహించేవారు. రైతులకు సరైన ధర ఇవ్వాలని దిశానిర్దేశం చేసేవారు. స్థానిక ఎమ్మెల్యే కూడా సమావేశం నిర్వహించి రైతులను ఇబ్బందులు పెట్టవద్దని చెప్తుండేవారు. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమై 15 రోజులు దాటినా ఇంతవరకు రైస్‌మిల్లర్లతో అధికారులు సమావేశం నిర్వహించలేదు. ఇకనైనా అధికారులు ధాన్యానికి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వర్సిటీలు పునరావాస కేంద్రాలుగా మారొద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 4.అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని యూనివర్సిటీలను కొందరు ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మార్చొద్దని సీఎం రేవంత్‌రెడ్డి వైస్‌చాన్స్‌లర్లకు సూచించారు. డబ్బున్న వారంతా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని, అందువల్ల ప్రభుత్వ వర్సిటీలు ప్రైవేట్‌తో పోటీపడాలని అన్నారు. విద్యార్థి కేంద్రంగా వర్సిటీలు పనిచేయాలని చెప్పారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం సీఎం యూనివర్సిటీలపై సమీక్షించారు.

పెద్దగా ప్రాధాన్యంలేని కోర్సులను రద్దుచేసి, కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని చెప్పారు. యూనివర్సిటీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో సమావేశం కావాలని సూచించారు. అనంతరం వర్సిటీల వారీగా చర్యలపై నివేదిక రూపొందించి సమర్పించాలని అన్నారు.

'మెరుగైన విద్యకు ప్రణాళికలు సిద్ధం చేయండి'

రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి విద్యాకమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యావ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని చెప్పారు. అంగన్‌వాడీలు, పాఠశాలల్లో తీసుకురావాల్సిన మార్పులపై అన్ని వర్గాలతో చర్చించి విధానపత్రాన్ని తయారుచేయాలని సూచించారు. ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ప్రధానకార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ



సలహాదారులు కే కేశవరావు, శ్రీనివాసరాజు, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర ఈవీ నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

# వనం వదిలి.. జనంలోకి.. హెచ్‌సీయూలో బుల్డోజర్లతో బెదిరిన జీవాలు

శేరిలింగంపల్లి, మార్చి 4:అమృత్ తెలంగాణ: హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలిలో ప్రశాంతంగా బతికిన మూగజీవాలు నేడు ప్రాణభయంతో పరుగులు తీస్తున్నాయి. చెట్లను, ఆవాసాలను బుల్డోజర్లు నేలమట్టం చేస్తుంటే బెదిరిన జింకలు గమ్యం ఎటో తెలియకుండా పరుగులు తీస్తున్నాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో జింకలు సంచరిస్తూ కనిపిస్తున్నాయి. శుక్రవారం గోపన్‌పల్లి, ఎన్టీఆర్ నగర్‌లో ఓ జింక హృదయవిదారకంగా తిరుగుతూ కనిపించింది. రహదారిపై ఉన్న పలు షాపుల్లోకి వెళ్తూ, బయటకు వస్తూ భయపడుతూ కనిపించింది. ఎన్టీఆర్ నగర్ ప్రధాన రహదారిపై పరుగెత్తగా వీధి కుక్కలు వెంటపడ్డాయి. స్థానికులు జింకను కుక్కల బారినుంచి కాపాడారు. ఆ తర్వాత జింక కనిపించిన ఇంట్లోకి వెళ్తూ, అక్కడి మనుషులను చూసి బెదిరిపోతూ బయటకు వచ్చింది. చివరికి ప్రహరీ గేటు లాక్ వేసి ఉన్న ఓ ఇంటి ఆవరణలోకి గోడదూకి వెళ్లింది. కుక్కలు లోపలికి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో జింక చాలాసేపు ప్రశాంతంగా అక్కడే తలదాచుకుంది. జింకను చూసేందుకు చాలామంది స్థానికులు అక్కడ గుమిగూడారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు, అటవీశాఖ అధికారులు, యానిమల్ వారియర్స్ కన్జర్వేషన్ సొసైటీ



ప్రతినిధులు జింకను నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు తరలించారు. జింక కొమ్ముకు స్వల్ప గాయమైందని, రెండు రోజులు చికిత్స అందించి జూపార్క్‌లో వదిలిపెడుతామని అటవీశాఖ అధికారులు చెప్పారు.

# అక్రమ అరెస్టులు నీ పతనానికి నాంది

హనుమకొండ సబర్బన్, ఏప్రిల్ 4 :అమృత్ తెలంగాణ: అక్రమ అరెస్టులు కడియం పతనానికి నాంది అని, నీతిమాలిన పనులు చేసిన నీ ఉప ఎన్నిక కోసం ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. వేలేరు మండలంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కడియం శ్రీహరి తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి పల్లా ప్రకటన విడుదల చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సోడషపల్లి గ్రామస్తులను కడియం అక్రమంగా అరెస్టు చేయించారని అన్నారు. నీ అధికార మదం ఎప్పటికీ శాశ్వతం కాదని పేర్కొన్నారు. ఏ పదవులు లేకుండా ఉన్న నిన్ను గులాబీ జెండా అక్కున చేర్చుకుని ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా చేసిందని గుర్తు చేశారు. చివరికి నీ బిడ్డకు కూడా టికెట్ తీసుకుని ఊసరవెల్లి సిగ్గుపడేలా తల్లిపాలు తాగి రొమ్ముగుద్దేలా వ్యవహరించావని ఎద్దేవా చేశారు. నువ్వు స్టేషన్‌ఘన్‌పూర్‌కు పట్టిన చీడపీడలాంటి వాడివని విమర్శించారు. తనను అనవసరంగా దుర్భాషలాడిన కడియం శ్రీహరిపై కేసు నమోదు చేయాలని పల్లా డిమాండ్ చేశారు. కాగా, పల్లాపై కడియం వ్యాఖ్యలకు నిరసనగా సోడషపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేశారు.



# శోభాయాత్ర ప్రశాంతంగా జరగాలి



హైదరాబాద్, ఏప్రిల్ 4 :అమృత్ తెలంగాణ: శ్రీరామనవమి శోభయాత్ర సందర్భంగా హైదరాబాద్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో శోభయాత్ర సందర్భంగా జరిగిన సంఘటనలు, బందోబస్తు ఏర్పాట్ల విషయమై చర్చించి వారికి తగిన సూచనలు చేశారు. చిన్న ఊరేగింపులు అనుసంధానమయ్యే కూడలి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, మతపరమైన ప్రదేశాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని నిరంతరం నిఘా కొనసాగించాలని సీపీ సూచించారు. ముందస్తు చర్యగా అధికారులు, సిబ్బంది, సిటీలోని అన్ని జోనల్ కంట్రోల్ రూమ్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ అధికారులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో లా అండ్ ఆర్డర్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ చైతన్యకుమార్, ఐటీ సెల్ డీసీపీ పుష్ప పాల్గొనగా వర్చువల్ జోనల్ డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ విశ్వవిద్యాలయాల నిర్మాణానికి భూమి పరిశీలన...

రేషన్ షాపును అకస్మికతనికి చేసిన అదనపు కలెక్టర్ కిషోర్ బాబు



గొల్లమడలో రేషన్ షాపును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అర్ డి ఓ రత్న కళ్యానీ గొల్లమాడ గ్రామంలో ఆకస్మికంగా రేషన్ షాప్ ను తనిఖీ చేయడం జరిగింది ప్రతి నెల సన్నబియ్యం ప్రభుత్వం ఇప్పటినుండి అందిస్తుందని బియ్యం పంపిణీ సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు గొల్లమాడ లోని సర్వే నెంబర్ 897 భూమిని జవహర్ నవోదయ విద్యాలయాల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నదా లేదా అని పరిశీలించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నయాబ్, ఆర్ ఐ సుమలత తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హనుమాన్ ఉత్సవ విగ్రహం నిలపడానికి రేకుల షెడ్డు నిర్మాణానికి 50వేల రూపాయలను విరాళం గ అందించిన బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి..




హనుమాన్ భక్తులకు రేకుల షెడ్డు నిర్మాణానికి 50 వేల రూపాయలను విరాళంగా అందించిన బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ స్వాముల ఉత్సవ విగ్రహం ఉంచ డానికి రేకుల షెడ్ నిర్మాణం కొరకు నిర్మల్ శాసనసభ్యులు, బిజెపి తెలంగాణ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి రూ. 50000/- లు విరాళం ఇవ్వడం జరిగింది. వాటిని మండల బిజెపి నాయకులు మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, నాయకులు దత్తురాం, రాజేందర్, లక్ష్మణ్, సుదర్శన్ రెడ్డి, సవీన్, గంగారం, సుధాకర్ స్వాములు పాల్గొన్నారు...

## ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో – ఈనెల 5న అష్టావధానం

నిర్మల్ జిల్లా భైంసా, ఏప్రిల్4 అమృత్ తెలంగాణ ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన అష్టావధానం విశిష్టంగా నిర్వహించనున్నారు. వేదం తపోవన్ కథగామ్ హైస్కూల్లో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ప్రముఖ శతావధాని డా.ఎం.వి. పట్వర్ధన్ అష్టావధానిగా పాల్గొననున్నారు. తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని కలిగిన అష్టావధాన కార్యక్రమంలో పృచ్ఛకులుగా ప్రముఖ సాహిత్యవేత్తలు పాల్గొంటారు. వారు అష్టావధానికి వివిధ అంశాల్లో ప్రశ్నలు సంధించి, వారి ప్రతిభను పరీక్షించనున్నారు.

పృచ్ఛకుల వివరాలు :
నిషిద్ధాక్షరి: కోవెల శ్రీనివాసాచార్యులు
సమస్య: దాసరి సాయన్న
దత్తపది: జాధవ్ పుండలిక్ రావు పాటిల్
న్యస్తాక్షరి: పీసర శ్రీనివాస్ గౌడ్
ఆశువు: బసవరాజు
ఛందో భాషణం: కొండూరు పోతన్న
అప్రస్తుత ప్రసంగం: గంగుల చిన్నన్న
వర్ణన: సల్లారాం కిషన్




కడారి దశరథ్ ఈ కార్యక్రమానికి సంచాలకుడిగా వ్యవహరించనున్నారు. ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "తెలుగు భాషాభిమానులు, కవులు, పండితులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అష్టావధానాన్ని విజయవంతం చేయాలని" కోరారు. తెలుగు భాషా ప్రాముఖ్యతను ముందుకు తీసుకెళ్లే ఈ కార్యక్రమం సాహిత్య ప్రియులకు విశేషంగా ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

## గురుకుల సీట్లలో వైకుంటపుర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ...

మాజీ సర్పంచ్ యువకుల సహకారంతో మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు..... వారిని అభినందిస్తున్న గ్రామస్తులు మండల ప్రజలు



గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం లోని వైకుంఠాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రైమరీ ఇంగ్లీష్ లో చదువుకునే విద్యార్థులు 8 మందికి గురుకుల లో సీట్లు రావడం వలన పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు గురుకుల ప్రవేశం పొందిన విద్యార్థులను అభినందించారు గత 5 సం,,రా నుండి ఇప్పటి వరకు 47 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సంపాదించడంతో మానా ఊరు మన బడి పేరు గ్రామాల్లోని యువకులు విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలలకు అభివృద్ధికి కృషి చేశారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం అంజనేయులు,...



ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్

అమృత తెలంగాణ ఏప్రిల్ 4 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు లికాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదినం సందర్భంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ హైదరాబాద్ లో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరుగింది..వారు మరెన్నో ఉన్నంత పదవులు పొందాలని బడుగు బలహీనర్గాలకు మరింత సేవచేయాలని ఆకాంక్షించారు..

## ఉపాధి కూలీలకు ఆర్పిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ తిను బండారాల ను అందించారు





సేద తీరుతున్న ఉపాధి కూలీలు

నిర్మల్ జిల్లా భైంసా ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ భైంసా మండలంలోని ఎడ్ బిడ్, జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఆర్ పి ఎఫ్ ఫౌండేషన్ రమ్య ప్రసాద్, స్వచ్ఛంద సంస్థ వారిచే మినరల్ వాటర్, తినుబండారాలను అందజేశారు. మండుటెండలలో ఉపాధి కూలీలు నిర్ణీత పనులు చేస్తుండగా మానవత దృక్పథంతో ఈ సాయం అందించామన్నారు. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్ సాదుల సాయి నాగన్న, శ్రీకాంత్ రెడ్డి,లక్ష్మణ్,చాకలి చిన్నారెడ్డి లు పాల్గొన్నారు

## ఐటీ టవర్ స్థాపించి 3,000 మంది యువతకు ఉద్యోగాలు కల్పించే అవకాశాన్ని జోగు రామన్న కల్పించారు.



దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బీజేపీ mp mla కు ఓట్లు వేసిన పాపానికి cci పరిశ్రమ పునరుద్ధరణకు పాటుపడకుండా 3000 పైన కుటుంబాలను రోడ్డుపైన ఈడుస్తున్నారు cci పరిశ్రమ పునః ప్రారంభమైతే ఆదిలాబాద్ జిల్లా ముఖ చిత్రం మారనుందని, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎన్ని పోరాటాలు చేసేందుకైనా సిద్ధమని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న పునరుద్ఘాటించారు. cci సాధన కమిటి ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పునరుద్ధరనే ధ్యేయంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో ముగిసాయి. గత పదిహేడు రోజులుగా రిలే నిరాహార దీక్షలను చేపట్టగా... గురువారం మాజీ మంత్రి జోగురామన్న నేతృత్వంలో సమితి సభ్యులు ఢిల్లీ లో కేంద్ర భారి పరిశ్రమల శాఖా మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు ఫ్యాక్టరీ ఆవశ్యకతను వివరించి... వెంటనే cci ని పునః ప్రారంభించాలని కోరగా... అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో దీక్షల్లో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి విరమింపచేశారు. cci సాధన కమిటి ద్వార చేపడుతున్న ఉద్యమాలను కమిటి కన్వినర్ దర్శనాల మల్లేష్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ తదితరులు వెల్లడించారు.

## జైశ్రీరామ్ హిందూ బంధువులందరికీ ముందుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాళ్ల బండి మహేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా హిందువుల ఐక్యత కోసం శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల తేది 06. రోజున సాయంత్రం 5.00 గంటలకు స్థానిక గోపాలకృష్ణ మఠం నుంచి భవ్య రాముని భారీ శోభాయాత్ర ప్రారంభమవుతుంది. ఈ ర్యాలీ ఆదిలాబాద్ పట్టణ పురవీధుల గుండా ప్రారంభమవుతుంది ర్యాలీకి సమస్త హిందూ బంధువులు మాటలు అక్కలు, అందరూ వేల సంఖ్యలో వచ్చి మన యొక్క హిందూ ఐక్యతను చూపించాలని శ్రీరామనవమి శోభాయాత్ర ఉత్సవ సమితి అధ్యక్షులు రాళ్ల బండి మహేంద్ర కోరారు మన యొక్క ఆచారాలను పాటిస్తూ శ్రీరామనవమి శోభాయాత్రని మనం భవ్యంగా ప్రారంభించుకొని ఆ యొక్క ర్యాలీలో మనమందరం పురవీధుల గుండా మన యొక్క రామనామ జపం చేస్తూ ముందుకు సాగాలని వారు కోరారు అలాగే ఈ శ్రీరామనవమి శోభాయాత్రకు just కిరణ్. రాంజీ. తదితరులు ఉన్నారు

## దౌర్జన్యం చేసి.. ఫెన్సింగ్ వేసి..

మంచిర్యాల, ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ: మంచిర్యాల జిల్లా కేంద్రంలోగల గర్మిళ్ల శివారులోని సర్వే నంబర్ 290లో అధికార పార్టీకి చెందిన ఓ లీడర్ దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సర్వే నంబర్‌లో దాదాపు 19.28 ఎకరాల భూమి ఉంది. ఇందులో 9 ఎకరాల్లో 2004 ప్లాటింగ్ చేసిన కొందరు రియల్టర్లు వాటిని విక్రయించారు. గడిచిన 20 ఏండ్లలో ఆ ప్లాట్‌లు ఎన్నో చేతులు మారుతూ వచ్చాయి. రెండు నెలల క్రితం అధికార పార్టీకి చెందిన నాయకుడు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్.. ఇక్కడ ఎకరం 25 గుంటలు కొనుగోలు చేశానంటూ 21 ప్లాట్‌ల చుట్టూ ఫెన్సింగ్ వేశాడు. ఆ 21 ప్లాట్‌లతో పాటు మరో 6 ప్లాట్‌లలో కొంతభాగం ఈ ఫెన్సింగ్‌లో పోయిందని ప్లాట్స్ కొనుగోలు చేసిన బాధితులు చెబుతున్నారు. 20 ఏండ్లుగా ఏనాడూరాని వ్యక్తులు ఉన్న ఫలంగా వచ్చి ఈ భూమి మాదంటూ దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేశారని వారు వాపోతున్నారు. రెండు నెలలుగా పోలీసులు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా.. ఎన్ని ఫిర్యాదులు చేసినా న్యాయం జరగడం లేదని, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇబ్బందులు పెడుతున్నారంటూ వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఫెన్సింగ్ వేసిన దగ్గర ధర్నాకు దిగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

ఆ సర్వే నంబర్‌లో ఎకరం 25 గుంటలు ఎక్కడ..?

2004లో మంచిర్యాల జిల్లాకు చెందిన కొందరు రియల్ ఎస్టేట్ ప్యాపారులు సర్వే నంబర్ 290లోని 9 ఎకరాల్లో ప్లాటింగ్ చేశారు. మొత్తం 137 ప్లాట్లు చేసి రెండు సంవత్సరాల్లో వాటిని విక్రయించారు. ఇదే సర్వే నంబర్‌లో ఓ డాక్టర్ పేరుపై ఎకరం 25 గుంటలకు 1980 నుంచి పట్టా ఉంది. ఆ డాక్టర్ 2025 జనవరిలో ఆ భూమి తనకు అమ్మేశారంటూ రామగుండం మాజీ కార్పొరేటర్ చెబుతున్నారు. ఆ ఎకరం 25 గుంటల భూమిని వ్యవసాయ భూమిగా పట్టా చేయించారు.

ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. వ్యవసాయ పట్టాతో దౌర్జన్యంగా వచ్చి ప్లాటింగ్ చేసిన భూమిలో సదరు కార్పొరేటర్ ఫెన్సింగ్ వేశారంటూ బాధితులు చెబుతున్నారు. 20 ఏండ్ల క్రితం రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్లాట్‌లు వ్యవసాయ భూములు ఎలా అవుతాయంటూ ప్రశ్నిస్తున్నారు. ఆ భూములను వ్యవసాయ భూములుగా ఎలా పట్టా చేశారో రెవెన్యూ అధికారులు చెప్పాలంటున్నారు.

అసలు ఆ ఎకరం 25 గుంటలు సర్వే నంబర్ 290లో ఎక్కడుతుందో సర్వే చేయించాలని కోరుతున్నారు. ఇవేమీ లేకుండా సర్వే నంబర్ 290లో ఎక్కడ ఫెన్సింగ్ వేస్తే ఆ భూమి వారిదే అవుతుందా అని ప్రశ్నిస్తున్నారు. 20 ఏండ్ల నుంచి లింక్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు అన్నీ పరిశీలించి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

ఎఫ్ఐఆర్ చేయని పోలీసులు..

ఈ విషయమై పోలీసులను సంప్రదించినట్లు బాధితు చెబుతున్నారు. సదరు మాజీ కార్పొరేటర్ తమ ప్లాట్‌లలో దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇలా జనవరి నుంచి ఇప్పటి వరకు



ఎనిమిదిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు ఒక్కసారి కూడా ఎఫ్ఐఆర్ చేయలేదట. ప్లాట్‌లను ఆక్రమించి ఇబ్బందులు పెడుతున్న మాజీ కార్పొరేటర్‌పై ఫిర్యాదు చేయడానికి వెళ్తే, తన మీద కాదు మీకు ప్లాట్‌లు అమ్మిన యాజమానుల మీద ఫిర్యాదు ఇవ్వడంటూ ఓ పోలీసు అధికారి ఫోర్స్ చేశారట.

దీంతో చేసేది ఏమీలేక బాధితులు రామగుండం వెళ్లి సీపీని కలిశారు. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పోలీసులు తిరిగి ఫోన్ చేసి ఫిర్యాదు ఇస్తే ఎఫ్ఐఆర్ చేస్తామని చెప్పారట. కానీ ఫిర్యాదు మీకు విక్రయించిన యాజమానుల మీద ఇవ్వాలంటూ చెప్పడంతో ఏం చేయాలో బాధితులకు పాలుపోలేదు. ఇక రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే అంతంత మాత్రంగానే స్పందన వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన ఓ వ్యక్తి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం వల్లే పోలీసులు ఎఫ్ఐఆర్ చేయడం లేదని బాధితులు చెబుతున్నారు.

అధికార పార్టీ లీడర్లు కావడంతో బాధితులు వెళ్లి ఎమ్మెల్యేను కలిసినట్లు చెబుతున్నారు. అక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో ఏం చేయాలో తెలియక ధర్నాకు దిగామని, మా భూములు మాకు కావాలని.. లేకపోతే ఇక్కడే సచ్చిపోతామంటూ బాధితులు చెప్పుకొచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి బాధితులందరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఏసీపీ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఫిర్యాదు చేసినప్పుడు ఎఫ్ఐఆర్ చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదనే చర్చ జిల్లాలో నడుస్తున్నది. ఇప్పటికైనా అటు పోలీసులు, ఇటు రెవెన్యూ అధికారులు బాధితులకు న్యాయం చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉన్నది.

## శ్రీ రామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఎడాది సైతం భారీ శోభయాత్ర చేపడుతున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ శ్రీ రామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఎడాది సైతం భారీ శోభయాత్ర చేపడుతున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. శోభయాత్ర కోసం స్థానిక గోపాలకృష్ణ మఠం వద్ద చేపడుతున్న శ్రీరాముని విగ్రహ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈనెల 6న స్థానిక గోపాలకృష్ణ మఠం నుండి సాయంత్రం 5 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందని.. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేందర్ జోగు రవి. రఘుపతి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భజలాల రీచార్జ్ కార్యాచరణ ప్రణాళిక పై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా తో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్ట్‌లో ఉన్న పనుల వేగాన్ని పెంచడానికి ముఖ్యంగా బేస్‌మెంట్ పూర్తి చేసుకుంటే ఇండ్లకు తక్షణమే డబ్బు చెల్లింపులు జరుగుతాయని, ఈ దిశగా అధికారులు వేగం పెంచాలని ఆదేశించారు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్ మెంట్ ఏరియా 400 SFT కంటే ఎక్కువ గాని, తక్కువ గాని, ఉండకూడదని, సిమెంట్ ఇటుకల తోనే గోడలు నిర్మించుకోవాలని, లోకల్ ఇటుకలు వాడకూడదని అన్నారు. నిరుపేద లబ్ధిదారులు బేసెమెంట్ నిర్మించుట కొరకు SHG గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అందుకు drdo చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామాలల్లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు 20 నుండి 30 బేసెమెంట్ లు నిర్మించాలని, AE lu ఫొటో అప్ లోడ్ చేయాలనీ అన్నారం ఇందిరమ్మ ఇండ్లు అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్ట్ అని దీనిని విజయవంతంగా పూర్తి చేసేందుకు పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి డబ్బులను నాలుగు విడతల్లో మంజూరు చేయడం జరుగుతుందనీ , మొదటి విడత చెల్లింపులు. బేస్‌మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు రూ. 1 లక్ష అందించాల్సి ఉంటుందని, అలాగే ఇండ్ల వివరాలు హౌసింగ్ విభాగానికి పంపితే.. వెంటనే ఆ చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.

ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంకా ప్రారంభం కానీ చోట త్వరగా ప్రారంభించాలని, మెస్త్రీలను ఒక్కొక్క మండలం నుండి కొంత మందిని తీసుకొని వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. మోడల్ విలేజ్ నిర్మాణ పనులు జూన్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

జిల్లా వ్యాప్తంగా గంజాయిని మరియు మాదకద్రవ్యాలను రూపమాపలి.

దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదు.

ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు సిబ్బందితో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలి.



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులలో నిజాయితీగా బాధితులకు న్యాయం చేకూరే విధంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో కేసులలో నిర్ణీత సమయాలలో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. హైవే దాబాలలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. హైవేలలో ప్రమాదాలను నివారించడానికి హాల్టప్ ఏరియాలను గుర్తించి అందులోనే లారీలు వేచి ఉండేలా, రోడ్లపై పార్కింగ్లు చేయకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గంజాయి మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా అణిచివేయాలని తెలిపారు. గంజాయి స్మగ్లర్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గంజాయి పండించే వారిపై ప్రభుత్వం పథకాలు రాకుండా నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాలలో సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల యొక్క అనర్థాలపై వివరించాలని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రతివారం ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ ల పై, నూతన చట్టాల పై, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులు, పోక్సో కేసులు, అండ్ ఇన్వెస్టిగేషన్ కేసులపై విచారణ జరిపి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ లిస్టులో పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని బాధితులకు సరైన న్యాయం, సరైన సమయంలో అందించే విధంగా సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సాక్షులను హాజరు పరచడంలో కోర్టులలో నిందితులకు సరైన శిక్షలు పడే విధంగా తన వంతు పాత్రను నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విడిసిలు ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు(బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు) అనుమతులు ఇవ్వకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చూడాలన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల వేలిముద్రలను సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపిఎస్,డీఎస్పీ సి హెచ్ నాగేందర్,పోతారం శ్రీనివాస్, సి ఐ లు భీమేష్,మొగిలి,రహీం పాషా,పాండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



: సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారంపై అధికారులతో ఆమె జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, రెవెన్యూ శాఖల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఎకరా భూమి విలువైనదని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తక్షణమే గుర్తించి, రెగ్యులర్ సర్వేలు నిర్వహించాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా సర్వే అధికారులు మ్యాప్ లను తయారు చేయాలని, అటవీ, రెవెన్యూ శాఖలలో ప్రజల భూ సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యలకు సంబంధించి కోర్టుల ఆదేశాల ప్రకారం అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్ – సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్.

రూ 39,600/- నగదు,9 మొబైల్ ఫోన్లు,7 బైక్స్, పేకాట ముక్కలు స్వాధీనం.

అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈరోజు స్థానిక జెడ్పి క్వార్టర్స్ ఏరియా వద్ద పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని బృందం దడిచేయగా 9 మంది పేకాట ఆడుతూ పట్టుపడ్డారని తెలియజేశారు. వీరి వద్ద నుండి రూ 39,600/– నగదు, పేకాట ముక్కలు,7 బైకులు, 9 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి కేసు నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు.

పట్టుబడ్డ వారి వివరాలు

1) కుందావార్ రాజేష్, టీచర్స్ కాలనీ.
2) దేగావత్ అశోక్, టీచర్,
3) నల్లూరి దామోదర్ భుక్తాపూర్.
4) టి సునీల్ గౌడ్ భుక్తాపూర్,
5) బెజ్జంకి అనిల్, విద్యానగర్.
6) కే గజానన్, వని .
7) తోట శ్రీనివాస్ రవీంద్ర నగర్.
8) సిగ్గం రాజేష్,జీ ఎస్ ఎస్టేట్.
9) ఆకుల భూమయ్య.

లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ తో పాటు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి, జిల్లాల కలెక్టర్లతో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ, ఇప్పటివరకు జిల్లాల వారీగా పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరు పేద ప్రజలకు అందాలని సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించి అదనపు లారీలను సమకూర్చుకోవాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారితో కలిసి స్వీకరించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను మంత్రికి, సి ఎస్ కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. సన్న బియ్యం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తీ ఏర్పాట్లను చేశామన్నారు. ప్రతి నెల సన్నబియ్యాన్ని సమయానికి ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. త్వరలోనే సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని స్వీకరిస్తామన్నాని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన వాహనాలు సీజ్ - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

ప్రజలకు ఇబ్బంది కలిగించే, సౌండ్ పొల్యూషన్ చేసే సైలెన్సర్ల తొలగింపు, వాహనాలు సీజ్.

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ను వాహనాలకు బిగించరాదు

ఇప్పటివరకు 50 అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు స్వాధీనం.

ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుచేసిన వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం మరియు పబ్లిక్ న్యూసెన్స్ కేసులు నమోదు చేస్తాం.







అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వాహనాలకు కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్లు కాకుండా వాటిని తొలగించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువత కొందరు విద్యార్థులు శబ్దం వచ్చేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది, ఇకనుండి వాటిపై పూర్తి కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు మరియు ఎంవియాక్ట్ కేసులు నమోదు చేయబడతాయని వాహనాన్ని సీస్ చేసి కంపెనీ నుండి ఉన్నటువంటి సైలెన్సర్ ని అమర్చిన తర్వాతనే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, తల్లిదండ్రులు, యువత వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సౌండ్ పొల్యూషన్ అరికట్టాలని తెలిపారు. ఇతర సైలెన్సర్లను ఏర్పాటు చేసి రోడ్లపై తిరగడానికి అనుమతి లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లను అమర్చిన 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను స్వాధీనపరచుకోవడం జరిగింది అని తెలిపారు. కంపెనీ నుండి వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.


# పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా



దండేపల్లి :అమృత్ తెలంగాణ: ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం, టీఏజీఎస్ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చాకలి ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంధ్య రాణికి వినతి పత్రం అందజేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ . 2500 ఆర్థిక సాయం , ఆరు గ్యారంటీలు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి పర్యవేక్షణ లేక పోవడం వల్ల గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించిందన్నారు. మరోపక్క మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు శుభ్రంగా రావడం లేదని విమర్శించారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, పోడు భూములకు హక్కు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి, కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్,చందు, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా, ఐద్వా మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమారాణి, సభ్యులు సమ్మక్క, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భూములను కాపాడండి. ఎమ్మార్పీఎస్ నాయకులకు స్వామివారి భక్తుల విన్నపం.





REGISTRATION & STAMPS DEPARTMENT
GOVERNMENT OF ANDHRA PRADESH
Help Desk? Dial 14544 | Asking bribe? Dial 14400
Department Login | Vendor Login
Menu

PROHIBITED PROPERTY REPORT

District: PRAKASAM
Mandal: SINGARAYAKONDA
Village : SOMARAJU PALLI-(0856004)

| S. No | Survey No | Extent(Unit) | Village Name | Notification Number | Notification Date | Other Reference | Holder Name |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 605/A | 26.36 | SOMARAJU PALLI-(0856004) | RCNO.M2/9576/2016 | 04-06-2016 | - | SRI VARAHA LAKSHMI NARASIMHASWAMY TEMPLE |

సింగరాయకొండ అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 4. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు సంబంధించిన ఆలయ భూములు అన్యాక్రాంతమగుతున్నప్పటికీ ఎండోమెంట్ బోర్డు శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులు నిర్లక్ష్యం వహించడం వెనక ఆంతర్యం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు అయితే ప్రధానంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 605/a లో 26 ఎకరాల 35 సెంట్లు విలువైన భూమి స్వామివారి కి సంబంధించిన భూమి కలదు అయితే గత రెండు రోజుల క్రితం పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ఉండే ఎండోమెంట్ బోర్డు కమిషనర్ నీ కలిసి 605/a లో 12 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమి అన్యాక్రాంతమవుతుందని ఆ భూమిని సత్వరమే కాపాడాలని దేవాదాయ శాఖ కమిషనర్ కి లిఖితపూర్వకముగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంతవరకు బాగానే ఉంది కానీ ఎమ్మార్పీఎస్ నాయకులు మరో విషయం మర్చిపోయారు 605/a సర్వే నెంబర్లలో 12 సెంట్లు దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయ భూములు మాత్రమే కావని మొత్తం విస్తీర్ణం 24 ఎకరాల 35 సెంట్లు ఉందని ఈ విషయం కూడా గమనించాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు కానీ ఆలయ భూములు కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు స్వామివారికి అనగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన భూములు కాపాడే విధానంలో ఎంఆర్పిఎస్ నాయకులు పై విషయం కూడా పూర్తిస్థాయిలో తెలుసుకొని స్వామివారికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువ కలిగిన భూములను మొత్తం ఈ సర్వే నెంబర్లు లలో మొత్తం విస్తీర్ణం రికార్డ పూర్వముగా బయటకు తీసి దేవాదాయ శాఖ కమిషనర్ కి తిరిగి వినతి పత్రం ద్వారా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి స్వామి వారి ఆలయానికి సంబంధించిన భూమిని కాపాడే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించి స్వామివారి ఆస్తులను కాపాడగల వారిని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు కానీ దేవాదాయ శాఖ కమిషనర్ కి ఇచ్చిన అర్జీలో 12 సెంట్లు మాత్రమే పలకరించడం కాదని మిగిలిన భూముల విషయం కూడా రికార్డ పూర్వముగా తీసుకొని తిరిగి ఎండోమెంట్ బోర్డు కమిషనర్ కి ఫిర్యాదు చేసినట్లయితే స్వామి వారి ఆస్తులు కాపాడే వ్యక్తులు అవుతారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా ఈ సర్వే నెంబర్ లో ఉన్న 26 ఎకరాల 35 సెంట్లు భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడి దేవుడికి సంబంధించిన విలువైన భూములను స్వామివారికి అప్పజెప్పేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు శతవిధాల ప్రయత్నాలు చేసి ఎండోమెంట్ బోర్డ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి స్వామివారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకుంటారని ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రజలు స్వామి వారి భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్వామి వారి భూములు కాపాడవలసిన నైతిక బాధ్యత ఎమ్మార్పీఎస్ నాయకులపై ఆధారపడి ఉందని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులు కోరుకుంటున్నారు అదేవిధంగా వీరు నిన్న ఎండోమెంట్ కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రములో కేవలం 12 సెంట్లు మాత్రమే పొందుపరిచారని ఈ విషయం గమనించగలరని కోరుకుంటున్నారు ప్రజలు 605 బార్ లో 26 ఎకరాల 35 సెంట్లు భూమి పైన తెలిపిన సర్వే నెంబర్లలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూమి కలదు. ఈ భూమి విలువ సుమారు కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్తులు స్వామి వారికి సంబంధించినవి కాబట్టి ఎమ్మార్పీఎస్ నాయకులు పై విషయంపై కాస్త పెద్ద మనసుతో ఆలోచించి శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు ఇదే సర్వే నెంబర్లలో మొత్తం విస్తీర్ణం తిరిగి వినతి పత్రంలో పొందుపరిచి ప్రకాశం జిల్లా ఒంగోలు ఎండోమెంట్ బోర్డ్ కమిషనర్ కి వినతిపత్రం ద్వారా ఇచ్చి స్వామి వారి ఆస్తులు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని స్వామి వారి భక్తులు ఎంఆర్పిఎస్ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి భూములు సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి కాపాడగల వారిని ప్రజలు కోరుకుంటున్నారు

# అనధికార లేఔట్ల చర్యలపై పై 14 మండలాల సెక్రటరీలకు శిక్షణ




అమలాపురం అమృత్ తెలంగాణ: ఏప్రియల్ 4: అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న 14 మండలములలోని 231 గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అనధికార లే అవుట్ల పై కఠిన చర్యలు తీసుకొను విధానము,భవన నిర్మాణ అనుమతులలో పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా వైస్–చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింటు కలక్టర్ నిశాంతి. టి. మాట్లాడుతూ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లలోను ఆన్ లైన్ లో మాత్రమె భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, అనుమతులు లేని భవన నిర్మాణములు మరియు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు లేకుండా వేస్తున్న అనధికార లే–అవుట్లు అన్నిటి పైన కఠిన చర్యలు తీసుకొని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు గ్రామముల ప్రణాళికా బద్దమైన అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. మరియు ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్ల ప్లాట్లు కొనుగోలు చేస్తే, సదరు ప్లాట్ల లో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పార్కులు ఏర్పాట్లు, మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయని, సదరు లే అవుట్ల లో ప్లాట్లు కొనుగోలు చేయడం వలన ప్రజలకు అన్ని సదుపాయాలు అందు బాటు లో ఉంటాయని వారికి మేలు జరుగుతుందని తెలియ జేశారు.పంచాయితీ సెక్రటరీలకు వారి పరిదిలోలేని భవన నిర్మాణ అనుమతులు, లే–అవుట్ల అనుమతులు ఇవ్వరాదని అట్లు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అల్లాడ స్వామి నాయుడు , అమలాపురం అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలాపురం పట్టణానికి మాస్టర్ ప్లాను ఆమోదించిందని, పట్టణాన్ని ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేయ డానికి మార్గం సుగమం అయిందని తెలియ జేశారు. అముడాకి రావల్సిన నిధులు అన్నీ చేకూరితే ఆ నిధులను తిరిగి పార్కులు, సుందరీ కరణ పనులు, వాకింగ్ ట్రాక్స్ మొదలగు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్ట డానికి వీలు కలుగు తుంది అని తెలియ జేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ వ్యవస్త లో శాశ్వతం గా ఉంటారని కావున ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి నిబంధన లకు అను గుణంగా పని చేయాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి డి.శాంత లక్ష్మి ప్రసంగిస్తూ ప్రతి ఒక పంచాయితీ కార్యదర్శి కచ్చితం గా నిబంధనల ప్రకారం పని చెయ్యాలని , తప్పులు చేసి, క్రమ శిక్షణా చర్యలు తీసుకొనే పని కల్పించ వద్దని కోరారు.శిక్షణ కార్యక్రమంలో అమ్ముడ ప్లానింగ్ అధికారి సత్యమూర్తి ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమమునకు 231పంచాయితీ లకు సంబంధించిన పంచాయితీ సెక్రటరీ లు, జిల్లా పంచాయతీ అధికారి డి.శాంత లక్ష్మి, ఏవో వి ఎస్ చిట్టి బాబు, ఏ పీ ఓ పి ఉమా మహేశ్వర రావు తదితరులు హాజరైనారు.

ఈ శిక్షణా కార్యక్రమం శ్రీ అల్లాడ స్వామి నాయుడు చైర్ పర్సన్ అమూడ,కలెక్టర్, ఆడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ ,వైస్–చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నేతృత్వం లో నిర్వహించడం జరిగిందని,వైస్–చైర్ పర్సన్ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?



రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.


# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి–ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com